# స్త్రీబుద్ధిః ప్రళయాంతకః

మాదిరెడ్డి సులోచన

మధుసూదన్‌రావు కారు పార్క్ చేసి, వెనక సీట్లోని ప్యాకెట్ తీసుకుని, లాక్‌చేసి హుషారుగా మేడ మెట్లెక్కాడు. ఆ రోజు మేడంతా నిశ్శబ్దంగా ఉంది. కారణం ఊహించలేకపోయాడు. చైతన్య ప్రవంతిలా తిరిగే రాధిక జాడ కనిపించ లేదు. ప్యాకెట్లు సోఫాలో పడేసి కూర్చున్నాడు.

"రాధీ! రాధికా—" మధుసూదన్ పిలిచాడు. ...లేచి పడక గదిలోకి ... గోడవైపు ... అమె పక్కలు యెగిరి ... ఆమె ఏడుస్తుందని అతనికి తెలి... వివాహమైన పన్నెండేళ్ళ నుండి ... అమెకంట కన్నీళ్ళు చూడలేదు. ... ఆమె కంటిలో అశ్రుబిందు ... చూడలేదు.

"రాధీ! రాధీ! ... ఏమిటి? ... ఏడుస్తున్నావు?"

"—————"

"చెప్పు రాధికా! నా మనస్సు కీడును శంకిస్తోంది."

"ఏం చెప్పాలి" విసురుగా లేచి కూర్చుంది. "నేను—నేను గొడ్రాలిని.... పిల్లలంటే ఏమిటో తెలియదు నాకు. పాపిష్టిదాన్ని. ఔనా"

"అలా అని యెవరన్నారు?" అతని కళ్ళు ఎర్రబడ్డాయి.

"ఈ యింటి పెద్దకోడలు. మీ ప్రియమైన వదిన—ఈ అవమానం భరించే కన్నా చావటమే మేలు—" రెండు చేతులమధ్య తలపెట్టుకుని బోరున ఏడ్చింది రాధిక. వదిన ఇలా అన్నదని వినగానే అతను కొద్దిసేపు మాట్లాడలేదు. ప్రియమైన ఇల్లాలి దుఃఖం చూడలేకపోయాడు. ఆమె తల మృదువుగా నిమిరాడు.

"వదినకు పిచ్చి యెత్తిందేమో. ఊర్కో రాధీ." చాలాసేపటికి రాధిక వెక్కిళ్ళు ఆపుకుంది.

"అసలు వదినగారేమని అన్నారు?"

"మీకు తెలుసుకదా పిల్లలని నేను యెంత అపురూపంగా చూస్తానో. పండగ పోసి కొన్న ఆటవస్తువులు పాడుచేసినా నేను ఒక్కమాటనలేదు. వివాహమైన క్రొత్తలో మీరు ప్రేమతో బహూకరించిన టాయిలెట్ సెట్‌లోని అద్దం ముక్కలు ముక్కలుగా చేశారు. నాకెందుకో అశుభంగా తోచింది. బేబిని రెండు దెబ్బలు వేశాను. అంతకే ఆమె యెన్ని మాటలన్నదని. గొడ్రాళ్ళకు మరో సత్యం తెల్సుండదట. పరాయి పిల్లలపై ప్రేమ పెంచుకోవటం భ్రమేనట...." ఆమె చెప్తూనే ఉంది. మధుసూదనరావు ముఖం వివర్ణమయింది. యెంతో గాయపడితే గాని రాధిక అలా అనదు. ఆమె ప్రేమమయి. అందుకే వెలమదొరల సాంప్రదాయాలు, వేలమీరవచ్చే కట్నాలు వదిలి మధ్య తరగతి కుటుంబానికి చెందిన రాధికను వివాహం చేసుకున్నాడు. ఆమె కాలేజిలో అతని జూనియరు.

సంప్రదాయాలు సరిపడక పోయినా, పుట్టింటి లేమిని చూపుతూ అత్తింటి బంధువులు హేళన చేసినా, భర్త చిరునవ్వు నీడన అన్నింటిని ప్రక్కకునెట్టి తాను నవ్వటానికే పుట్టాను అన్నట్టు బ్రతికింది. తనకు సంతానము లేదని ఏనాడు తీరిగ్గా కూర్చుని విచారించలేదు. మధుసూదన్‌రావు అన్న శ్రీహరిరావుకు ఏటా సంతానం కలుగుతుంటే, తోడికోడలికి ఏ కష్టం కలుగకుండా రాధిక తాను పెంచింది. క్రొత్తవారికి పిల్లలను కన్నవారెవరో తెలుసుకోవటం కష్టంగా ఉండేది. తన కొడుకులమధ్య అన్యోన్నత కలకాలం అలాగే నిలవాలని, వృద్ధమాత యెప్పుడూ ప్రార్థించేది. అన్యోన్యతకు అసలు కారణం రాధికేనని కోడలిని విపరీతంగా అభిమానించేది. శ్రీహరిరావు భార్య అరుంధతి అయినా అసూయాపరురాలు కాదు. తోడి కోడలిపై కోపంవస్తే "ఆ చిన్న దొరసాని పని ఇదంతా" అంటూ విసుక్కోవటమే అందరూ యెరుగుదురు. ఈనాడు అంత లేసి మాటలన్నదంటే నమ్మశక్యం కాకుండా ఉంది. చెప్పింది రాధిక కాబట్టి నమ్మవల్సి వస్తుంది.

"అదంతా పీడకలగా మర్చిపో రాధికా. నీవు కావాలన్న శాంతినికేతన్ చీరలు తెచ్చాను లే." బయటనుండి ప్యాకెట్టు తెచ్చి విప్పాడు.

"ఇప్పుడేం వద్దండీ. నా మనసు బావుండలేదు."

"ఈ చీరలో నిన్ను చూడాలని యెంతో ఉత్సాహంగా వచ్చాను." అతను నిరాశగా ముఖం పెట్టాడు.

"మీరు మరీ చిన్న పిల్లల్లా పట్టు పడతారు" బలవంతంగా నవ్వి లేచింది. తెల్లచీరపై కాఫీ రంగు పువ్వులతో ఆకర్షణీయంగా ఉన్న దుస్తులు, రాధిక శరీరానికో వింత అందాన్ని చేకూర్చాయి. ఆమెకు ఉల్లాసం కల్గించే చోట్లన్నీ తిప్పి తీసుకువచ్చాడు. అందరూ నిదురబోయాక యిల్లుచేరి నిదురబోయారు. మర్నాడు ఏదో గ్రంథాలయంప్రారంభోత్సవముందని భర్త వెళ్ళిపోయాక, పెత్తిగా తిరిగింది రాధిక. పిల్లలనుండి తప్పించుకోవటానికి తలనొప్పి సాకుతో తలుపులు బిగించింది. అరుంధతి అయినా ఒక్కసారి వచ్చి "ఏదో నోరు జారాను చెల్లీ" అంటే

పోయేది. పిల్లలు చుట్టూ చేరి చేసే అల్లరి చూచి గర్వంగా నవ్వుకుంది.

ఈ చిన్న దొరసాని పిల్లలను కనక ఉండా యెన్నాళ్ళుంటుందో చూద్దాం అనుకుంది. అటు పిల్లలను అదుపులో పెట్టలేక. ఇటు చిన్న కోడలికి నచ్చచెప్పలేక అత్తగారు సతమత మవుతున్నారు.

క్రొత్త రోడ్డు పోయించే విషయమై అధికారులతో వాదించి అలసటగా ఇల్లు చేరాడు మధుసూదన్. రాధిక కిటికీ దగ్గర నిలబడి యెటో చూస్తుంది.

"రాధీ!" మృదువుగా భుజం తట్టాడు.

"వచ్చారా." వెనుకకు తిరిగింది. భర్త రెండు చేతులు పట్టుకుంది. ఉబికి వచ్చే కన్నీరు బలవంతంగా ఆపుకుంది.

"ఏమండీ- వివాహమయిన ఇన్నేళ్ళలో మిమ్మల్ని ఏదీ కోరలేదు. నాకోర్కెలు గ్రహించి మీరే అన్నీ తీర్చారు. ఇప్పుడు నా అంతట నేను కోరే ఈ ఒక్క కోర్కె తీర్చండి."

"ఛ. నన్ను కన్నీటితో అర్థించడం లా! పిచ్చిదానా! ఆజ్ఞాపించే అధికారం ఉంది." కన్నీరు వత్తి భుజాల చుట్టూ చేయి చుట్టాడు.

"మీ విశాల హృదయం నాకు తెలుసు. మనసు దర్పణమువంటిది. తెలిసి విసిరినా, తెలియక విసిరినా రాయి దాన్ని ముక్కలు చేస్తుంది. ఆ ముక్కలు అతికినా సహజంగనే కనిపిస్తాయి. నా హృదయ దర్పణం ముక్కలు అయి పోయింది. నేను పిల్లలకు దూరంగా ఈ యింట ఉండలేను. వారిని దగ్గరకుతీసుకోనూలేను. నన్ని బాధనుంచి రక్షించండి. నన్ను అర్థం చేసుకోకండి...." అతని చేతులు విడిపించుకుని మరో గదిలోకి పారిపోయి తలుపు వేసుకుంది. "స్త్రీ అనాదిగా పురుషునికో సమస్యగానే మిగిలిపోయింది." అనుకుని నిట్టూర్చాడు మధుసూదన్ రావు.

దంపతులకు చెందిన వస్తు సముదాయమంతా తోటలోని బంగళా చేరింది. అపరాధిలా అత్తగారికి పాదాభివందన చేసి వరుగెత్తినట్టే. కార్లోకి వెళ్ళి కూర్చుంది రాధిక.

"అన్నయ్యా.... నన్నపార్థం చేసుకోవద్దు. దూరంగా నిల్చున్న అన్నగారివద్దకు వెళ్ళాడు అతను.

"అదేమిటి మధూ. మనము శాశ్వతంగా విడిపోతున్నామా. మరదలి మనసు కుదుట పడగానే వస్తారుగా." తమ్ముడి భుజం తట్టాడు. గదిలో అరుంధతి కుత, కుతలాడి పోయింది. "సాగితేసరి- యింత చిన్న విషయానికి రాద్ధాంతం చేసి ఇల్లు వదలాలా? పోనీ." అనుకుంది. తోటలోకి వచ్చాక రాధిక కొంత తేరుకుంది. ఉద్యమే లేస్తూ మొక్కల సంరక్షణలో లీనమయ్యేది.

● ● ●

రవీంద్ర జయంతిలో చిత్రకారుల సమావేశం ఉందని భార్యా భర్తలు తయారవుతుండగా వరుసకు ఆడబడుచు అయిన సుధాదేవి వచ్చింది, రాధిక తన ప్రయాణము మానుకుంది. ఆడబడుచు మర్యాదలన్నీ పొందిన పిమ్మట అరుంధతి అతిశయం. రాధిక మర్యాదలతో పోల్చి చూచుకున్న ఆమె హృదయం అరుంధతి పట్ల కసిగా మారింది.

"ఒక్కసారయినా పిల్లలను తీసుకుని ఇటుగా వచ్చిందా మీ అక్క? యెంత చేశావు. దానికి తెలుసులే. ఉత్తుత్త అలక లేగా సాగనివ్వని. యెలాగు ఆస్తంతా తన బిడ్డలకెగా."

"పోనివ్వండి వదినా, తేలికగా" సుధాదేవి నోరుమూసింది గాని, తన హృదయంలో బయలుదేరిన సంచలనాన్ని అణచలేక పోయింది. తన వాటాలో నుండి ఒక్క పైసా కూడ అరుంధతి పిల్లలకు దక్కరాదు. దక్కకూడదు. స్థిర నిశ్చయానికి వచ్చింది. 'అనాథ శరణాలయాలకు రాస్తే?' 'యెవరినైనా దత్తత తీసుకుంటే? అవేవి సాగవని తెలుసు! శ్రీహరి, మధుసూదన్ల మైత్రి అలాంటిది. అన్నదమ్ములే కాక ప్రియమిత్రులు కూడా. వారి మైత్రికి భంగం రాకుండా పని సాధించాలి. బాల్కనీలో నిలబడి ఆలోచిస్తుండగా నౌకరు నారయ్య సాయంత్రం పోస్టులో వచ్చిన ఉత్తరం తెచ్చాడు. వృద్ధ దాసి మంగమ్మ పూలమాల తెచ్చింది.

"యెక్కడి నుండి దొరసానమ్మా ఉత్తరం?"

"నాన్నగారు రాసినట్టున్నారు." ఉత్తరం చించింది.

చి॥ లక్ష్మిసౌభాగ్యవతి రాధికను నాన్న ఆశీర్వదించి వ్రాయునది.

ఇక్కడంతా క్షేమము. నీ క్షేమము తెలుప గోరాను. నీ తరువాత ముగ్గురు చెల్లెండ్ల పెండ్లి యెలాగో చేశాను. వదే, వదే నిన్ను సాయం అడగటం సమంజసము కాదు- కాని అడగక తప్పటం లేదు. ఆఖరు చెల్లి శశిరేఖ పెళ్ళి చేసి నిశ్చింతగా ఉండాలని. ఈ యేడు తన చదువు కూడా ఆపేశాం. అబ్బాయి భారత్ హెవీ ఎలక్ట్రికల్స్‌లో ఫిట్టర్‌గా ఉద్యోగం చేస్తున్నాడట. అయిదు వేలు కావాలంటున్నారు. ఒక్కసారి నువ్వు వచ్చి చూస్తే, నిశ్చయించుకుందాం. మీ అమ్మ నిన్ను అడిగినట్టు చెప్పమంది...." తను చూడటమంటే ఆర్థికంగా అదుకోమనే. చిన్నగా నవ్వుకుంది.

"ఏమిటో! దానిష్టం. నేను చెబితే వినేదా!" అంటుంది హాల్లో, మంగమ్మ. "ఏమిటి మంగమ్మా?" నవ్వుతూ వచ్చింది రాధిక.

"మా పెద్ద అమ్మాయి మొగబిడ్డలు లేరని భర్తకు మళ్ళీ పెళ్ళి చేసిందమ్మా. ఆ వచ్చింది దీన్ని నానా మాటలంటుందంట. తెచ్చి యిక్కడే ఉంచుకోరాదా. అంటాడు నారయ్య...." ఆ తరువాత మంగమ్మ మాటలు వినిపించలేదు. మెరుపులాంటి ఆలోచన ఆమెబుర్రను తొలిచివేయసాగింది. త్వరగా పడక గది చేరి తండ్రికి జవాబు రాసింది.

● ● ●

"రాధీ నీకేం మతిగాని పోయిందా? ఆవేశంలో ఏదో అంటున్నావనుకున్నాను. శశినేమిటి, నేను పెళ్ళి చేసుకోవటంఏమిటి? బహు భార్యత్వము యెప్పుడో మా వెలమ దొరల్లో అమల్లో ఉండేది. కాలంతోపాటు మనుష్యులు మారారు." అన్నాడు తీవ్రంగా.

"వామతి ఉందనే అంటున్నాను. మన ఆస్తి పాస్తులు పరాయివారికి పంచి పెట్టే

విశాలహృదయం నాకు లేదు. ఈ వివాహం జరగాలి...."

"వీల్లేదు. నా కెంత మాత్రం ఇష్టం లేదు. యెంత ఆడపిల్ల తండ్రి అయినా మీ నాన్నకు మనసెలా ఒప్పింది?"

"మా నాన్న నా హృదయ వేదన గ్రహించారు. మీరు గ్రహించలేదు. సరే నేను చచ్చిపోతే పెళ్ళి చేసుకుంటారుగా" అన్నది కోపంగా. "పిచ్చి మాటలు మాని శాంతంగా ఆలోచించు రాధీ. వదిన చిన్నమాటన్నందుకు యింత బాధ పడుతున్నావ్. దేవ్వరిది మాత్రం తప్పు కాదా?" "యెందుకంటుంది? పుట్టబోయే బిడ్డలు మన పిల్లలు. శశి నా చెల్లెలు." అన్నది, గర్వంగా. మధుసూదన్ యెన్ని విధాలుగా చెప్పినా వినలేదు. వివాహ దీక్ష పూనింది. కథను పాలించింది. ఆవేశం, దుఃఖదలంత చెప్పి మరోటి లేదు. వాటిముందు విద్య, వివేకం కొరగాలేదు.

తిరుపతిలో పద్మావతీ దేవి ఆలయ ప్రాంగణంలో శశిరేఖ మెడలో మాంగల్యం కట్టారు మధుసూదన్. బంధువులు, స్నేహితులు గుస గుస లాడారు. రాధిక పట్టుదలతో వివాహం చేసిందని భర్త మరొక వ్యక్తి అనుకుంటే యెక్కడ లేని దుఃఖం వచ్చింది. బలవంతంగా నిగ్రహించుకుని తిరుగుతుంది. బంధుజనంతో బంగళాకు తిరిగివచ్చారు. "చంద్రికా! మిగతా సంగమంతా పూర్తి చేయండే నాకు తలనొప్పిగా ఉంది." రెండవ చెల్లెలికి పని అప్పగించి, గదిలో దూరింది.

"రాధీ .. తలుపు తీయి." పది నిమిషాలు పిలిచాక తలుపు తీసింది. వెంట డాక్టర్ను. ఆ క్షణంలో భర్త అనురాగానికి గర్వపడింది. అతను యిచ్చిన మాత్రలు వేసుకుని పడుకుంది. తను నిదర బోతేగాని భర్త కదలడు. కళ్ళు బలవంతంగా మూసుకుంది. యెవరో వచ్చారు గదిలోకి.

"చంద్రా! రాధికి ఒంట్లో బావుండ లేదు. ఈ కార్యక్రమాలు జరక్కపోతేనేం?" భర్త నెమ్మదిగా అనటం వినిపించింది.

అడుగుల సవ్వడి దూరం అయింది. అతన్ని బలవంతంగా అక్కడి నుండి పంపే బాధ్యత తన మీదుందని తెల్సినా స్త్రీ కుండే సహజమైన బలహీనత వల్ల, అతని సమక్షంలో కునుకుతీసింది. కలత నిద్ర నుండి మేల్కొన్న రాధిక సిగ్గుపడింది. తల దగ్గర ఈజీచైర్లో వెనక్కు వాలి నిదర బోతున్నాడు మధుసూదన్. తన ప్రక్కన చోటు చేసుకుని గువ్వలా ఒదిగి నిదరబోతుంది శశిరేఖ. అమాయకంగా నిదుర బోయే చెల్లి చెక్కిలి ముద్దాడింది. నెమ్మదిగామంచము దిగింది.

"మధూ!" భర్త చెవి దగ్గర గొణిగింది."

"ఇప్పుడెలా ఉంది రాధీ?"

"నాకేం! బాగున్నాను. లేచియిలామంచము పైకి పడుకోండి. మీరీమధ్య మరీమొండి కేశారు. చిన్నగా మందలించి గది విడిచి వెళ్ళిపోయింది. ఆ రోజే కాదు. యే రోజు అతను శశిరేఖతో గడపాలని ఆమె సన్ని



లో సర్వం మరిచిపోవాలని కోరింది. ఒకవిధంగా రాధికకు తృప్తిగానే ఉంది. "అక్కయ్యా. నాకేమన్నా పుస్తకాలు తెప్పించి పెట్టు" అని చెల్లెలు అడిగినప్పుడు గర్వంతో కూడిన చిరునవ్వుతో తల పంకించేది. యెన్నో సాయంత్రాలు భార్యా, భర్తలు షికారుకెళ్తే తోటలో ఒక మూల కూర్చుని చదువుతూ గడిపేది శశిరేఖ. పేదరికంలో పెరగటం చేత ప్రతిదానికీ రాజీపడటం అలవాటయింది. తండ్రి వివాహము నిశ్చయించినాడు హృదయము పగులకుండా పదిలపరుచుకుంది. యెదిరించితే అక్కనుండే సహాయము లభించదు. తండ్రి యెట్టి పరిసితులలోను నివాహం చెయ్యలేడు. యెదిగిన ఆడపిల్లను చూచి లోకం చేసే అవహేళ భరించే కంటే కుటుంబగౌరవం కాపాడటము ఉత్తమమని భావించింది మధుసూదన్ ముసలివాడేం కాదు. ఆ ఇంట్లో తనకు లభించే ఆదరణ యెలాంటిదో కూడా అంచనావేసింది. భర్త వేశ్యాగృహంలో ప్రవేశించినట్టు రావటం పోవటం కథగా తోచేవి. కోరికలను, ఆవేశాలను, ఆశలను అదిమిపట్టి యెప్పుడూ పుస్తకాలతో కాలక్షేపం చేయటం నేర్చుకుంది.

• • •

మూడు రోజులు బెంగుళూరులో గడిపి వచ్చారు మధుసూదన్, రాధికలు. తోటలో మొక్కలకు సంరక్షణ జరుగలేదని మాలిని కేకలేస్తూ వెళ్ళిందామె. మధుసూదన్ పైకి వెళ్ళాడు. తన గదికి వెళ్తుంచే శశిరేఖ గదిలో మాటలు వినిపించాయి.

"ఏమోనమ్మా! మీ గొప్పోళ్ల సంగతులన్నీ చిత్రమే. యింతకాడికి పెండ్లెవరు చేయమన్నారు? కొత్త పెళ్ళికూతుర్లా తను ఆయ నెంబడి తిరుగుతూ మిమ్మల్ని ఇలా వదిలేయటాని మనసెలా ఒప్పిందో? పరాయిదానివా సయాన చెల్లెలివి."

"ఊరుకో మంగమ్మా ఏం మాటలవి. నాకిలాగే బాగుంది."

"గొప్పోళ్ళకు గుండెలు లోతేనమ్మా. ఆయన కన్నా కట్టుకున్నదానివని కనికరం లేదా? అసలు తప్పంతా మీ చేతుల్లో ఉంది."

"నా చేతుల్లో నా! లేదే!" నవ్వుతుంది శశిరేఖ.

"యహ పొండమ్మా. ఈ వనవాసం దేనికిట. మీకు మొగాళ్ళను యెలా వశపరచుకోవాలో తెలియదు." ఈసారి ఆమెకు రోషం వచ్చింది కాబోలు.

"అదేం పెద్ద విషయం కాదు. పురుషుడు వెన్నవంటి వాడు. స్త్రీ అగ్నిగోళము. ఆ తీక్షణతకు కరిగిపోతాడు. స్వంత అక్కతో పోటీ పడటం చాతకాదు. నేను ఏమయినా ఫరవాలేదు" చిన్నదయినా శశి మాట్లాడిన మాటలు అతన్ని కదల్చి వేశాయి. మంగమ్మ వెళ్ళిపోగానే అపరాధిలా గదిలోకి వెళ్ళాడు. శశిరేఖ అదరిపడి లేచింది. ఆ సమయంలో యెప్పుడూ భర్త తన గదిలోకి రావటం యెరగదీ అరుమాసాల్లో.

"అంత అదిరి పాటు దేనికి శశీ?"

మా అభిమానులకు

హృదయపూర్వక శుభాకాంక్షలు

— : పార్ట్నర్స్ : —

బి. వి. హనుమంతరావు
గోపరాజు రామచంద్రరావు
పి. వి. పున్నారావు

గీతా పబ్లికేషన్సు,

అరండల్ పేట 5 వ లైన్,

గుంటూరు—2. [అం. ప.]

"లేదు బావా.... ఇప్పుడే వచ్చారా, అక్కయ్యేది?"

"క్రింద ఉన్నది క్రిందకెళ్ళా. నాకో కప్పు టీ ఇద్దువుగాని." అని వెనుక దిగి వచ్చింది. మంగమ్మ తెచ్చి ట్రే తీసుకుని టీ కలిపి యిచ్చింది.

ఆ నాటినుంచి రాధికతో పాటు శశిరేఖను యెక్కడికి వెళ్ళినా పిలిచేవాడు. రాధికకు కోపమొచ్చినా అంటవే నర్దుకొనేది. ఒకోసారి గంటల గంటలు శశిరేఖదగ్గర కూర్చుండి పోయేవాడు.

"అక్కయ్యకవి పెట్టకుండ వదివెళ్ళండి బావా"

"వాటికి భరించగాలి గా ఉందా శశీ"

"బావా!" ఆమెకళ్ళు కృతజ్ఞపూరితము లయ్యేవి. "స్త్రీ కళ్ళె పాతివ్రత్యం కంటే ఏం కోరుకుంటుంది బావా. మన కాపురం అందరికంటేటికాదు. ఒకవైపు మొగ్గుచూపి కంటికేప్పుట న్యాయంకాదు." అతను అక్కడకు ప్రేమతో దగ్గరకు తీసుకునేవాడు.

"మనిహాపానికి కూడా కన్నా. పీవింత తొణ్ణంగా ఆలోచిస్తావని అనుకోలేదు." ఓదార్పి రాధిక దగ్గరకు వెళ్ళేవాడు. కాలం ప్రశాంతంగా గడిచిపోతున్నది.

● ● ●

మధుసూదన్, రాధికల ప్రాకకోట పేంజిప్తూమని గోపులతిరుగ్రా, తీరిక లేకుండా ఉన్నారు. రాధికశరీరంలో ఏదోమార్పు గమనించింది. సంతోషిస్తూతో అవార్త మంగమ్మ చెవిన వేసింది. మంగమ్మ సంతోషం చెప్పనలంకాదు, నౌకర్ల కందరికూ చాటింది. పెద్ద యజమానురాలికి వార్త అందజేసి సహా మతి కొట్టాలని నారయ్య మధుసూదన్ తల్లి దగ్గరకు పరిగెత్తాడు. తలంపులతో పడుకున్న రాధికకే ఈ విషయం ఆలశ్యంగా తెల్సింది. ఓపిక చేసుకుని లేచింది. తన శ్రమ ఫలించినందుకు, తోటివారిముందు గర్వంగా తలెత్తుకు తిరిగే అవకాశము కలిగినందుకు యెంతో ఆనందపడింది. చెల్లెలి గదిలోకి పోబోయింది, కిల కిల నవ్వులు వినరావటంతో ఆగి పోయింది.

"వదలండి బావా .... వదలమంటే. ఏమిటీ అల్లరి?"

"అబ్బం.. ఈ రోజు నాకెంత సంతోషంగా ఉందో తెలుసా!"

"సంతోషమేమిటి?" శశి కంఠము పరిహాసంగా ఉంది.

"ఇలా దగ్గరకువచ్చి నాహృదయముపై చెయ్యి పెట్టి చూడు తెలుస్తుంది."

"అది తెలుప వనులే'

"ఇంత సంతోషాన్ని నాకందజేసిన నీకేం ఇవ్వగలను?"

"ఇమిస్తారేమిటి?

"నువ్వేది కోరితే అది. నా ప్రాణమైనా సరే ...." అక్కడ నిలబడలేక పోయింది రాధిక. గదిలోకి పరుగెత్తి వచ్చి మంచాన్ని ఆశ్రయించింది. మధుసూదన్ మారిపోతున్నాడు. శశి సదాసీజనానికి అందజేసి వార తనకు చెప్ప లేదు తనేకా యింట్లో ప్రాముఖ్యం ఏం లేదా? ఆ క్షణంలో సర్వం యెవరో దోచుకుపోయినట్లు బాధపడింది.

"అమ్మగారూ! పెద్దమ్మగారు వచ్చారు., వార్త అందజేసి పరుగెత్తింది. పనిపిల్ల. అత్తగారు వేరుగా వచ్చిన తరువాత రావటం మొదటిసారి. తొందరగా బట్టలు సరి చేసుకొని వచ్చింది. క్రిందిహాల్లోని దృశ్యము మరింత కలవరపరిచింది. సిగ్గుతో పెళ్ళికూతురిలా కూర్చున్న శశిని అక్కున చేర్చుకుని సంతోషం ప్రకటిస్తున్న అత్తగారు. చిరునవ్వుతో, గర్వంగా (అని రాధిక, ఊహేకావచ్చు) వింటున్నాడు మధుసూదన్.

ఇంత ఒంటరి వారెవరు లేరని ఫీలయింది. తనపై తనకే జాలి కలుగసాగింది. వచ్చి అత్తగార్కి పాదాభివందనము చేసింది.

"ఏమ్మా రాధికా. నీ కోర్కె నెరవేరింది. భగవంతుడు మిమ్మల్ని చల్లగా చూడాలి నూర్జుకాలాలపాటు."

"ఇప్పుడే వచ్చారా?"

"అవునమ్మా. పూజలో ఉండగా నారయ్య వచ్చి చెప్పాడు. అరుంధతి వాళ్ళు కూడా చాలా సంతోషించారు. వస్తామన్నారు. ఈ విధంగానైనా మీరంతా కలుసుకుంటున్నారని నాకు తృప్తిగాఉంది." అత్తగారి మాటలు వింటుంటే రాధిక హృదయము కలుక్కుమంది. తను యెవరిపై పగ సాధించాలని....తన సర్వస్వము ఫణంగా పెట్టింది .... త్వరగా అటునుండి పూజాగృహముకేసి నడిచింది. సర్వ అలంకారములతో శిలలాఉన్నమూర్తి



ముందు పడిపోయింది. భగవాన్! నాహృదయములో అసూయకు తావు ఉండనీయకు. తెలిక నేను పారేసుకున్న వస్తువుపై భ్రమతొలగించి, త్యాగ గుణం ప్రసాదించు తండ్రీ." ప్రార్ధిస్తూ అచేతనంగాపడి పోయింది. యెంత సేపలాఉందో తెలియదు. తన కత్యంత ప్రియమైన స్పర్శ అది. ఆ స్పర్శతోమెదడు పనిచెయ్యటము మొదలు పెట్టింది.

"డాక్టరుగారిని పిలిపించండి బావా." దీనంగా అంది శశి.

"నద్దమ్మా, సంతోషంతో మతి పోగొట్టుకుని స్పృహ కోల్పోయింది. ఇలా పడుకోబెట్టు బాబూ" మధు చేతులలోని రాధిక తనూలత సోఫాలో విశ్రాంతి తీసుకుంది.

"రాధీ....రాధీ." ఆదుర్దా నిండిన కంఠంతో పిలుస్తున్నాడు భర్త. 'అం.... ఏం లేదు." సిగ్గుపడి లేచికూర్చుంది. దినమంతా వచ్చేపోయే బంధువులతో, అభినందనలతో గడిచిపోయిందామెకు. సాయంత్రము వెళ్ళి తోటలో, కూర్చుంది. వెనుకాలే శశిరేఖ వచ్చింది.

"అక్కా! ఇలా ఒంటరిగా కూర్చున్నావేం?"

"నేను వంటరిదాన్నేగా శశీ."

"అక్కా...." దెబ్బతిన్నట్లు చూచింది.

"యెందుకే ఆ అనుమానం. అంత సంకోచ

హోర్త దాసీలకు చెప్పావు ముందు. అది నీ బంధువులకు అందింది."

"అక్కా! అపార్థం చేసుకుంటున్నావు. నీకు మొదట అందజేయాలనే గౌత్రి నీదగ్గర కూర్చున్నాను. తలనొప్పితో బాధ పడుతున్నావని, యేమాట చెప్పొద్దన్నారు బావగారు. ఉదయము నీ గదికి వద్దామనుకునే లోపలే, మంగమ్మ పసిగట్టి అడిగితే దాచలేక పోయాను. ఆమె అంత తొందరగా చాటిస్తుందని తెలియదు." అన్నది దీనంగా. అప్పటికే ఆమె కళ్ళల్లో నీళ్ళు సుళ్లు తిరుగుతున్నాయి.

"ఛ, నేను యేమన్నానని," చెల్లిలిని దగ్గరగా తీసుకుని నుదురు ముద్దు పెట్టుకుని, కన్నీరు వత్తింది.

నవ్వుతూ మధుసూదన్ కూడా వచ్చాడు. అందరూ ఆ సాయంత్రము కులాసాగా గడిపారు.

ముసుపులేని ఆరాటం, ఆందోళన, అవమానము, అనుమానము రాధికగుండెల్లో గూడు కట్టుకుంటున్నాయి. మధుసూదన్ శశితో మాట్లాడుతున్నప్పుడు తన గుండెల నెవరో పేరుచెస్తున్నట్టు ఆరాటపడేది. భర్త కాసేపు కంటికి కనిపించకపోతే దూరమైపోతాడేమోనని ఆందోళన పడేది. అతను శశి గదిలో గంటసేపు గడిపితే తనను నిర్లక్ష్యము చేస్తున్నాడేమోనని, అవమాన పరుస్తున్నాడేమోనని బాధ. శశి కాస్త నవ్వుతూ మాట్లాడితే భర్తను తనకు దూరం చేస్తుందని, అనుమానపడేది. అంతా రాధికదే ఊహా అనటానికి వీల్లేదు. మధుసూదన్‌కు తండ్రి నవుతాననే ఊహ అతి మధురంగా గర్వంగా ఉన్నది. అతని గర్వానికి కారణమైన శశి అంటే రూపము, ఆరాధనా ఉన్నాయి. మాతృత్వము పొందుతున్న ఆనందముకంటే తను ఆయింటి కోరలుగా వచ్చిన కార్యము సఫలము అయినందుకు చాలా సంతోషించేది శశి.

ఆరోజు మధు,రాధికలు యెటో వెళ్ళారు. తోచక ట్రాన్సిష్టర్ పట్టుకుని వెన్నెల్లోకి వచ్చింది. పచ్చికపై పడుకుంటే మనసు ఉల్లాసంగా ఉంది. ట్రాన్సిస్టర్‌లో వచ్చే కర్ణాటక సంగీతానికి తన గొంతు కలిపి సన్నగా పాడుతూ పడుకుంది. పిలవని దానికి రెండుసార్లువచ్చి, ఆమె ఆనందానికి అంతరాయము కల్గించలేక వెళ్ళిపోయింది మంగమ్మ. పేటనుండి వచ్చిన మధు, రాధిక వాడి చూపులు లెక్క చేయక భార్యను వెతుక్కుంటూ ఆమె పడుకున్న చోటకి వచ్చాడు. తెల్లని, వెంకటగిరి చీరలో శరీరపు ఒంపులు దాచుకోలేక పోతుంది. కొందరు గర్భవతులు శరీరము లావెక్కి వికారంగా కనిపిస్తారు. శశిరేఖ మాత్రం అందంగా కనిపిస్తుంది. మోయలేని బరువు అన్నట్టు ఉంది.

"శశీ,"

"మీరా." తిరిగిచూచింది. అతనికళ్ళు చల్లని వెన్నెలలు కురుస్తున్నాయా అన్నట్టు ఉన్నాయి. ట్రాన్సిస్టర్ ఆఫ్ చేసింది అతని కళ్ళల్లోకి చూస్తూ.



"ఊం. రాణిగారూ విహరిస్తుంటే." పక్కున నవ్వింది.

"పడుకున్నాను దొరగారూ." అన్నది.

"నిన్నిలా చూస్తుంటే మాటలు తడబడుతున్నాయి." మెల్లిగావచ్చి ఆమె తలవైపు కూర్చున్నాడు. ఆమె అతని ఒడిలోకి ఒరిగి పోయింది.

"ఇలా వెన్నెలలో పడుకుంటే హాయిగా ఉంది."

"అలాగా పాపం. రోజూ ఉండదుగా. నాకు నీ సాన్నిధ్యమే వెన్నెలగా ఉంటుంది శశీ. నాకింతటి ఆనందాన్ని యిచ్చిన నిన్ను యెలా పూజించాలి."

"పూజలు నమస్కారాలు వద్దులెండి. ఇలా ప్రేమగా చూస్తే చాలు:

"అల్ప సంతోషివి శశీ! యెప్పుడూ ఏవీ అడగవు. ఏం కోరికలు లేవా?.

"యెందుకులేవు? అవి అడక్కుండానే తీరుతున్నాయి, ఆ మృతమూర్తి అక్కయ్య వల్ల, అనురాగమూర్తియయిన మీవల్ల." అతని గుండెల్లో తల దాచుకుంది. అలాంటి కబుర్లతో కాలం తెలియలేదు. తన రెడియం వాచీ తెరిచి చూచాడు. ఒంటి గంట చూపింది.

'చాలా రాత్రి అయింది శశీ.' అతను లేచాడు. ఆమె లేచింది.

'అబ్బ....కాళ్లు వాచాయి.' అన్నది. అతను చేతులమీదుగా తీసుకున్నాడు.

"దించండి."

"ఇక్కడ కాదు. మేడపైన: ట్రాన్సిస్టరు తీసుకున్నాడు.

'బావుంది. దించమంటే.'

"దించనంటే" ఆమెలాగే సాగదీశాడు. అవలీలగా ఆమె నెత్తుకుని మేడయెక్కాడు. అతను, సంతోషములో, తన కంటే ముందు మరొకరు వెళ్తున్నారన్న విషయము గ్రహించలేదు.

"గదిలో ఉక్కగా ఉంది" అన్నది.

"అయితే బాల్కనీలో పడుకో ప్రక్కవేయలేము కదూ!"

"దించండి. నేను తెచ్చుకుంటాను."

"ఇంట్లోయింతమంది ఉండగా నీవు తెచ్చుకోవటమేం కర్మ."

"దినమంతా పనిచేసేవారు అలసిపోతారు. వద్దండి."

'అయితే మీ అక్కయ్యను పిలుస్తాను. రాధీ....రాధీ...." అంతవరకు అవతలిగదిలో నిల్చున్న రాధిక హృదయము కుమ్మరాములా ఉంది. పెదవులు బిగపట్టి కోపాన్ని దిగమింగింది.

"మీకు బొత్తిగా ఏం తెలియదు. దించండి." అతను భద్రంగా పడకకుర్చీలో దించాడు.

"నేను తెస్తానుండు." గదిలోకి వెళ్ళి పరుపుదిండు తెచ్చి అమర్చాడు. తనవస్తువులు తను తీసుకోలేని భర్త....ఈవాడు? రాధిక గదిలోకి పారిపోయింది. తను అరుంధతికి ఆస్తిదక్క కూడదనేఅనుకుంది. కాని, తన భాగ్యం దొంగిలింపబడుతుందనుకొలేదు. తను నిర్మించుకున్న ఆశల సౌధంలోకి అప్సరసలా శశి ప్రవేశిస్తుందనుకొలేదు. రూపమేర్పడని సంతానముపై అపే


శతో తనను చెల్లెలికి దాసి పనిచేయమనే భర్త రేపు సంతానాన్ని మామకుంటే? ఏముంది. శశిరేఖ అతని హృదయాన్ని పరిపాలించే మహారాణి. ఆమెకు ఆమె సంతానానికి దాకికి చేసేదాసి తను. మంగమ్మకు, తనకు భేదంలేదు.

"ఇంకెమంది పనివారుంటా నా పనులు నువ్వే చేయాలా రాధీ." అనే భర్తయెంత తేలికగా అవమాన పరి డు. అదంతా వ్యామోహము. బంధువులం శశిని మాత్ర స్థానములో కూర్చుండబెట్టి రవిస్తే తన్ను చూడలేరు చూచి భరించలే . భర్తతనను విస్మరించి శశిరేఖ చుట్టూ తి గితే, సహించలేదు. సహించి బ్రతుకలే . ఒక రోజు మధుసూదన్ రాధికల ప్రేమ చూచి ఈర్ష్య పడేబంధు జనము. తనను మాచి పరిహసిస్తే భరించలేదు. అన్నింటి న్నా ముందు తను తప్పుకోవాలి. యెలా? యెలా? ఆలోచిస్తూ కిటికీదగ్గర కూర్చుంది సూర్యోదయమయినా ఆమె కనులముందు అంతా చీకటిగానే ఉంది. అవిరామంగా ప్రవించే అశ్రువులు ఒత్తుకుని బయటకు చు వింది. మొక్కలకు మందుకొడుతున్న నార య్యను చూడగానే ఆమె మస్తిష్కంలో మెరుపులాంటి ఆలోచన కల్గింది. గుండె బ్బరం చేసుకుని బాల్కనీలోకి తొంగి చింది. నిశ్చింతగా ఒక ప్రక్కకు తిరిగి డుకుంది శశి. ఆమె ముఖానపడే భాస్కరు వేడి కిరణాలను నిరోధించాలని, బాల్కనీలో తెర కడుతున్నాడు మధుసూదన్.

"యెందుకూ...." అంది అసహనంగా.

"ఉష్...." బయటకు వ డు. "రాత్రి ఆలస్యంగా నిదురపోయింది. ఏ మాత్రం అలికిడి అయినా లేస్తుంది. పద." ఆమె ముఖంచూ స్తే అంతమాట అనేవాడేకాదు. బుసలు కొడుతూ భర్తవె కాలే మేడ దిగింది రాధిక. రాధామాధవు మధ్య మరొకరికి స్థానము లేదనుకొన్నది

"బెంగుళూరునుండి వ్యాపారం సాగటం లేదని మేనేజరు ఉత్తరం రా నెలరోజులయింది. వెళ్ళి విషయాలు చూసుకోవాలండి."




"రేపు వెళ్తాను. అమ్మగారికి సంపాదనపై మోజు పెరిగిందే." అన్నాడు నవ్వుతూ.

"మరి పెరక్కపోతే యెలా." రేపటికి పనంతా పూర్తిచేసి భర్త తిరిగి వచ్చేసరికి శోకమూర్తిలా తను మిగిలిపోతుంది. తన శోకము నివారించుటకై తన బాధను మరిచి పూర్వపు భర్త తనకు మిగులుతాడు. ఒకరి కొకరు ప్రాణమై మిగిలిన జీవితము గడుపుతా . తమ తదనంతరము ఆ ఆస్తియెవరికి పోతేనేం. గంగలో కలిస్తేనేం.

"అమ్మను రమ్మని ఉత్తరం రాయండి. నాకేదో భయంగాఉంది. మీరుకూడా దగ్గర లేకుండా వెళ్తున్నారు." అంది శశి.

"ఇంకా పదిరోజులకుకాని ప్రసవించదన్నారుగా డాక్టరు. రేపు సాయంత్రం వచ్చేస్తాను. అమ్మగారికి ట్రంక్‌కాల్ చేస్తా. అన్నింటికి మీ అక్కయ్యఉంది." ప్రేమగా భార్య బుగ్గలు నిమిరి బయలుదేరా . అతను వెళ్లాక వచ్చి మంచముపై పడుకుంది. తోచక పుస్తకం తీసింది.

"అబ్బ యింకెన్నాళ్లో ఈ బరువు" అను కుంది. వారిసంతోషం చూస్తే అలాంటి బరువు ఓ బరువేనా అని నవ్వుకుం . పాలగ్లాసుతో రాధిక ప్రవేశించింది.

"రా అక్కా" లేచి కూర్చుంది. చాలా రోజులకు అక్క తన గదిలోకి వచ్చింది. రాధిక వెళ్ళి చెల్లెలి మంచంలో కూర్చుంది.

"రావద్దామని. నిన్న మొన్నంటే మీ బావగారు చూచుకొనేవారు." కాస్త నిష్ఠూరంగా అంది.

"పో." నవ్వుతూ ముఖం ప్రక్కకు తిప్పుకుంది.

"పోవాలి. మీ బావగారు నీ వెనకాల తిరుగుతూ పనులేం పట్టించుకోటం లేదు. ఈ పాలుత్రాగు. పుట్టబోయే బిడ్డలకెలాంటి రోగాలు రావని మందు పంపారు అత్తగారు. అది కలిపాను." పాలగ్లాసు అందించింది. రాధిక చెయ్యి వణకడం శశి గమనించనే లేదు. పాలు తీసుకుని గడగడ త్రాగేసింది.

"ఏం మందక్కా. వెగటు!" ముఖం చిట్లించింది.

"మందులు తియ్యగా ఉంటాయా...."

శశికేసి చూడకుండానే బయటికి వచ్చింది. అదిరే గుండెను అదుపులోకి తెచ్చుకుంటూ రెండు మెట్లుదిగింది, క్రిందిమెట్టదగ్గర భర్తను చూచి పాలిపోయిన ముఖంతో నిలబడిపోయింది.

"మీరు__మీరు...."

"ఏమిటి రాధీ అలా చూస్తావు నేనే. ట్రైన్‌మిస్‌అయింది." అతను పైకి వచ్చాడు. ఆమె చర చర క్రిందికి దిగింది.

"మీరు వచ్చేశారా." ఆనందంతో లేవబోయిన శశి "అమ్మో" అంటూ కడుపు పట్టుకుంది.

"ఏమిటి శశీ." ఆమె భుజాల పట్టి కుదుపుతూ అడిగాడు.

"కడుపులో నొప్పి. అబ్బా భరించలేని నొప్పి....మంచినీళ్ళు"

మెలికలు తిరిగిపో సాగింది. నీళ్ళు త్రాగించాడు. వాంతి చేసుకుంది. గదంతా వెగటు వాసన వెయ్యసాగింది.

"ఏం .... ఏం తిన్నావు."

"ఏం తినలేదు....అమ్మో. అక్కయ్య యిస్తే కప్పు పాలు త్రాగాను....అమ్మో.... నా ప్రేవులు....బయటికి వస్తున్నాయి...." జాలిగా చూచింది. ఆమెను చేతులపై యెత్తుకుని క్రిందికి దిగాడు.

"మంగమ్మా....నారయ్యా!" అతని అరుపులకు యింట్లోని నౌకర్లంతా హాల్లోకి వచ్చారు.

"జాఫర్‌ను కారు బయటకుతియ్యమను. మంగమ్మా రెండుదిళ్ళు తీసుకునిరా." నిమిషాలమీద అన్నీ జరిగిపోయాయి. అమ్మ వేగి కళ్ళల్లో పడితే కారు కదిలిపోయిందని తెలుసుకున్నారు మిగిలిన నౌకర్లు.

"జాఫర్....పోనియ్యి......" మాటా ఇరవైమైళ్ళ స్పీడుతో పోతోంది కారు.

"బావా....నేను....నేను బ్రతకను" తిరిగి వేస్తోంది.

"వద్దుశశీ, ఆమాటనకు. నా ఆస్తినంతా వెచ్చించి, నిన్ను రక్షించుకుంటాను." కదలకుండా గుండెలకదుముకున్నాడు. కారువెళ్ళి ఆస్పత్రిముందాగింది, స్ట్రెచ్చర్ కోసం ఎదురుచూడక ఎమర్జెన్సీ రూమ్‌లోకి తీసుకెళ్ళాడు,

"డాక్టర్ ఆమెను రక్షించాలి. బిడ్డ ఏమయినా ఫరవాలేదు."

"మా ప్రయత్నము మేము చేస్తాము."

అతను వెళ్ళి తలుపువేసుకున్నాడు. మంగమ్మతోబాటు మధుసూదన్‌రావు అసహనంగా, అసహాయంగా చూడసాగేడు. మరో గంటకో అన్నగారూ, తల్లీవచ్చారు.



"ఐ యామ్ సారీ, మా ప్రయత్నం మేం చేశాము. స్ట్రాంగ్ పాయిజన్__"

మధుసూదన్ శిలలా నిలబడిపోయాడు "నాతల్లో" అంటూ మంగమ్మ తీసేకేకలు కూడా అతని చెవులకు సోకలేదు. పోలీసులు గొడవ కాకుండా అన్నీ చూచుకున్నాడు శ్రీహరిరావు.

బిడ్డతో తీరిగా ఇంట్లోకి రావల్సినశశి విగతజీవియై నిర్మలంగా నిశ్చలంగాభర్త ఒడిలో పడుకొని యిల్లుచేరింది. సాయంత్రము వరకు ఆమెను అగ్నిదేవుడికి ఆహారంగా సమర్పించి, అందరూ యిల్లుచేరారు. గదిలో శిలాప్రతిమలా కూర్చున్న రాధికలో చలనము కలుగసాగింది. తలగోడకు వేసి బాదుకుంది. భర్తను క్షమార్పణ కోరాలని యెంతో ధైర్యం కూడకట్టుకుని అయిదారు సార్లులేచి, కూర్చుండిపోయింది. కోళ్ళుకూస్తున్నాయి. నెమ్మదిగా లేచి శశి పడుకునే గదిలోకి వెళ్ళింది. రాత్రి భర్త ఆగదిలోనే పడుకోవటం చూచింది. లైటు వేసింది. నలగని పడక ఆమెను వెక్కిరించింది. క్రిందికి దిగబోయింది.

"ఏం మనుసులో, గొప్పోళ్ళమనస్సులో కనికారం ఉండదే మంగమ్మా."

"ఏం గొప్పో. ఇంత పాపమా." వినలేక మళ్ళీ తనగదిలోకి పరుగెత్తింది.

మసక వెల్తురులో గది గుమ్మముదగ్గరో కాగితము కనిపించింది. ఆత్రంగా తీసింది, విప్పింది భర్తవ్రాతే.

రాధికా అననా, రాక్షసీఅననా....

"స్త్రీని....కవులు యెంత అందంగా వర్ణిస్తారు. స్త్రీ హృదయము అసూయకు ఆలవాలమని నేడో కఠిన సత్యము తెలుసుకున్నాను. మనది ప్రేమ వివాహము. దాని పర్యవసానము ఇంత దారుణంగా వుంటుందని నేను ఊహించలేదు. బిడ్డలు లేరని నేను ఏనాడు విచారించలేదు. పసిబిడ్డల చిలిపి చేష్టలు చూసినప్పుడు క్షణం చలించినా, ఇంతే రాసిపెట్టి ఉందని సరిపెట్టుకునేవాడిని. నా మెడలువంచి. వద్దో అంటున్నా నాకు తిరిగి వివాహం చేశావు. నా వంశాంకురమునకు కారణమైన నిన్ను నా హృదయములో దేవతగా పూజించుకున్నాను. నీవు మట్టిబొమ్మవని నాకేం తెలుసు! నా ఊహలకు....తీయని ఊహలకో రూపము ఏర్పడకముందే. నా ఆశలు, అడుగంటించావు. నీదెంత పాషాణ హృదయము. నీవిచ్చిన విషము ఔషధంలా త్రాగిన నీరక్తం పంచుకు పుట్టిన చెల్లెలిని చూస్తూ యెలా నిగ్రహించుకున్నావు? నీలో యింత అసూయ ఉందని తెలిస్తే, ఆ అమాయకురాలిని కొట్టేవాడిని, తిట్టేవాడిని, నీ అసూయాగ్నిలోపడి భస్మము కానిచ్చేవాడినే కాను. నీ ఆస్థిని, అతిశయాన్ని, పంతాన్ని నీకే వదిలిపోతున్నాను. యెక్కడికో యెందుకో నాకేతెలియదు...." అంతే తరువాత అలాగే విరుచుకు పడిపోయింది. శబ్దంవిన్న మంగమ్మ పరుగున వచ్చింది. "రాధమ్మో....రాధమ్మతల్లో" అంటూవచ్చినంత వేగంగా పరుగెత్తుకు పోయింది క్రిందికి.

□●□